2011 కేంద్ర సాహిత్య అకాడమీ
ఉత్తమ బాలసాహిత్య పురస్కారం గెలుపొందిన పుస్తకం

భూపాల్

# ఉగ్గుపాలు

పిల్లల కథలు



# ఉగ్గుపాలు

(2011 కేంద్రసాహిత్య అకాడమీ ఉత్తమ బాల సాహిత్య పురస్కారం
పొందిన చిన్నపిల్లల కథలు)



భూపాల్

వెన్నెల ప్రచురణలు

UGGUPAALU

A Collection of Kendra Sahitya Akademy Children Letrature Award (2011) Winning Short Stories by **Bhoopal**

Copy Right : M. Sadguna

Rs. : **100/-**

**Cover Design** : Ale Laxman

**Illustrations** : K. Babu

**First Edition** : Spruha Saahiti, July 2005

**Second Edition** : June 2008

**Third Edition** : Vennela Prachuranalu, July, 2012

**Published by** : M. Uday Kumar, Vennela Prachuranalu - 5
2-2-985, Saahithi Sadan, Amberpet, Hyderabad - 500 013.
A.P. Ph : 09866204260
email : mail2bhoopal@gmail.com

**For Copies** : Navayuga, Prajashakti, Disha, Vishalandhra, Sahachara

**Printed at** : Prathibha Graphics, Baghlingampally, Hyderabad.
Ph : 09391024114, email : prathibhagraphics@yahoo.com

**ఉగ్గుపాలు : భూపాల్**

**హక్కులు** : యమ్. సద్గుణ

**కవర్ డిజైన్** : ఏలే లక్ష్మణ్

**లోపలి బొమ్మలు** : కె.బాబు (నిజామాబాద్)

**వెల** : **100/-**

**మొదటి ముద్రణ** : స్పృహ సాహితీ సంస్థ, **2005** జులై

**రెండో ముద్రణ** : జూన్, **2008**

**మూడో ముద్రణ** : వెన్నెల ప్రచురణలు, జులై **2012**

**ప్రచురణ** : యమ్.ఉదయ్‌కుమార్, వెన్నెల ప్రచురణలు - 5
**2-2-985**, సాహితీ సదన్, అంబర్‌పేట,
హైదరాబాద్ (ఆం.ప్ర) **500 013**. ఫోన్ : **09866204260**

**ప్రతులకు** : నవయుగ, ప్రజాశక్తి, దిశ, విశాలాంధ్ర, సహచర.

**ముద్రణ** : ప్రతిభ గ్రాఫిక్స్, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్.
ఫోన్ : **09391024114**

# పసి హృదయాలను వెలిగించే కథలు

'బాల్యంలో ఉన్నంతటి స్వచ్ఛమైన సంతోషం, తాత్కాలికమైన విచారం మరెక్కడైనా ఉంటాయా?' అంటాడు ముల్కరాజ్ ఆనంద్.

భూపాల్ కథలు చదివితే ఈ మాటలు గుర్తుకొచ్చాయి.

మాయమర్మ మెరుగని దశలు శైశవం, బాల్యం. అందుకే బాధ వేస్తే ఏడుస్తారు. ఆనందమైతే అల్లరి చేస్తారు. అన్నిటినీ అప్పటికప్పుడు వ్యక్తం చేస్తారు. అంతే త్వరగా మరిచిపోతారు. వీటిని అంతే సహజంగా తన కథల్లో ఆవిష్కరించి పాఠకుల్ని చకితుల్ని చేయడం భూపాల్ కథన నైపుణ్యం.

ఇవి పిల్లల కథలు. పిల్లల గురించి పిల్లలకి చెప్పే కథలు.

పిల్లల ప్రపంచాన్ని పెద్దలకి పరిచయం చేసే కథలు.

పసి హృదయాలను వెలిగించే కథలు.

ఈ కథలు పిల్లల దుఃఖాల్నీ, ఆనందాల్నీ పరిశీలించి రాసినట్టుగా ఉండవు. పిల్లల్లో ఒకడై వాళ్లతో ఆడిపాడి, అల్లరి చేసి రాసినట్టుగా ఉంటాయి. అందుకే మన మనసులకు మెత్తగా తాకుతాయి. పిల్లల అమాయకత్వంలోనే కరుణాతరంగం దాగి ఉందని చెబుతాయి. పెద్దల కష్టాల్ని చూసి కరిగిపోయే లక్షణం పిల్లల్లోనూ ఉంటుంది. ఈ పుస్తకంలోని చాలా కథల్లో ఇది కనిపిస్తుంది. పిల్లల చిన్ని చిన్ని బెంగలు, దిగుళ్లు, అమాయకపు మాటలు శిశు హృదయంతో ఆవిష్కరించారు రచయిత.

పిల్లల ప్రవర్తన, ఆలోచన, అంతరంగం ఏ తీరున ఉంటుందో, పెద్దల ప్రవర్తన, మాటలు వాళ్లని ఏ దిశగా నడిపిస్తాయో ఈ కథలు చదివితే తెలుస్తుంది. వారి సున్నిత హృదయాలపై చిన్నప్పుడే గాఢమైన ముద్రలు పడతాయి. పిల్లలతో పెద్దలు ముఖ్యంగా తల్లిదండ్రులు సున్నితంగా వ్యవహరిస్తారా, మొరటుగా ప్రవర్తిస్తారా అన్న దాన్ని బట్టి వారి భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. సామాజిక ప్రభావాలు, టీవీ ప్రభావాలు ఉండకపోవు. కానీ శైశవ దశలో తల్లిదండ్రుల పెంపకం, స్పందించే తీరును బట్టి పిల్లల్లో కొన్ని నిశ్చితాభిప్రాయాలు ఏర్పడతాయి. అవి తర్వాతి దశలో వారి జీవన గమనాన్ని ప్రభావితం చేస్తాయి. కనుక పిల్లల మనసెరిగి ప్రవర్తించడాన్ని తల్లిదండ్రులు నేర్చుకోవాలి. భూపాల్ కథలు చదివితే ఈ విషయం మనకు తెలియకుండానే స్ఫురిస్తుంది. మన ఇంట్లోనూ, మిత్రుల ఇళ్లలోనూ పిల్లల్ని చూస్తుంటాం. వారి హావభావాలు, మాట్లాడే తీరు గమనిస్తుంటాం. ఇదంతా యథాలాపంగా సాగుతుంది. కానీ ఈ కథలు చదువుతున్నప్పుడు పిల్లల ప్రపంచాన్ని మళ్లీ కొత్తగా దర్శిస్తున్న అనుభూతి కలుగుతుంది. మనం చాలాసార్లు చూస్తూ కూడా పట్టించుకోని అనేక సూక్ష్మ విషయాల్లోని గాఢత ఈ కథలు చదివినప్పుడు అనుభవంలోకి వస్తుంది.

ఇది రచయిత కథన నైపుణ్యం వల్ల సాధ్యమైంది. చిన్న చిన్న అంశాల్ని చిన్ని చిన్ని పదాలతో చెప్పే ప్రయత్నం సఫలీకృతమైంది. ఈ కథలు చెప్పడంలో రచయిత ఒక సృజనకారుడిగానే కాకుండా ఒక సైకాలజిస్టుగా కూడా దర్శనమిస్తాడు. పెద్దల మనస్తత్వంలో రావాల్సిన మార్పుల్ని చెప్పకనే చెబుతాడు. తెలంగాణ నేటివిటీ ఈ కథల్లో అంతర్భాగం. ప్రాంతమేదైనా బాల్యం ఒక్కటే అన్నట్టు ఈ కథలు ఏ ప్రాంతంలోని పిల్లలయినా, పెద్దలయినా చదివి అనుభవించి పలవరించడం సాధ్యమే. కథకుడిది తెలంగాణ ప్రాంతం కనుక తెలంగాణ భాష కథనంలో రావటం సహజం. అంతేగాక తెలంగాణలో పిల్లలు ఎలా ఉంటారో, ఎలా పెరుగుతున్నారో ఈ కథలు చెబుతాయి. మారుతున్న

చదువుల తీరు వారి వేష, భాషల్లోనూ మార్పులు తెస్తుంది. ఈ పరిణామం సైతం ఈ కథల్లో రికార్డు అయ్యింది.

భూపాల్ కథలు చదివే క్రమంలో రస్కిన్ బాండ్ కథలు గుర్తుకొచ్చాయి. ఆయన ప్రభావం ఈయన మీద ఉందని దీని అర్థం కాదు. ఈ ఇద్దరి కథల్లోను కథని సూక్ష్మంగా చెప్పడం అనే సుగుణం ఉంది. క్లుప్తతని పాటిస్తారు. అలాగే కథని ఆర్ద్రంగా చెప్పే లక్షణం ఉంది. పరిసరాల వాతావరణాన్ని తమ అక్షరాల ద్వారా దర్శింపజేస్తారు. ఈ కారణంగా కథ చదివే క్రమాన మనసు లోగిలి ముందు దృశ్యం రూపుగడుతుంది. దీనివల్ల పాత్రలు, వాతావరణం కళ్లకు కట్టినట్టుగా ఉండి కథలు వాటంతటికవి చదివిస్తాయి.

అద్దంలో చందమామని చూపినట్టు వాళ్ల గురించి వాళ్లకు చెబుతాయి ఈ కథలు. కనుకనే ఈ కథల్ని పిల్లల చేత చదివించాలి.

తమ చిన్ననాటి జ్ఞాపకాల్లోకి వెళ్లి పసితనం తాలూకు అనుభూతుల్ని నెమరు వేసుకునేందుకు పెద్దలు ఈ కథలు చదవాలి.

మనసున్న మనిషిగా బ్రతకడానికి కాసింత అమాయకత్వం ఉండాలి. శైశవపు ఛాయలు హృదయంలో ఏ మూలనైనా దాగుండాలి. వీటి కొరత ఉన్నవారికి ఆ లక్షణాల్ని కాసింతయినా ప్రోది చేసే బలం ఈ కథలకి ఉంది.

- గుడిపాటి వెంకటేశ్వర్లు

# ఉగ్గుపాలు

## విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | లేట్ కమర్ | 1 |
| 2. | అమ్మమ్మ మాట | 3 |
| 3. | సహాయం | 5 |
| 4. | ఓదార్పు | 9 |
| 5. | భయం | 11 |
| 6. | పిల్లల సినిమాలు | 12 |
| 7. | నీళ్ళు | 14 |
| 8. | రాయి విసిరితే | 17 |
| 9. | కొత్త బ్యాగ్ | 19 |
| 10. | ఏం కావాలి? | 21 |
| 11. | నిద్ర | 23 |
| 12. | గల్ల గురిగి | 25 |
| 13. | క్రికెట్ మోజు | 29 |
| 14. | తమ్ముడు | 31 |
| 15. | కిమి జవాబు | 33 |
| 16. | ఆపద | 35 |
| 17. | కోడి | 37 |
| 18. | లీడర్ | 39 |
| 19. | మీసం | 41 |

| | |
|---|---|
| **20.** సన్నీ పాట | **43** |
| **21.** పిన్ని పెళ్లి | **45** |
| **22.** దాచితే | **47** |
| **23.** గారాబం | **49** |
| **24.** డాక్టర్ - గుడ్డు మిత్రులు | **53** |
| **25.** అన్నం తింటే | **55** |
| **26.** బలం | **57** |
| **27.** అది చూడు | **59** |
| **28.** క్లాసు మానీటర్స్ | **61** |
| **29.** దొంగలు | **63** |
| **30.** ముఖం చూసినవేళ | **65** |
| **31.** వ్రతం | **69** |
| **32.** చిన్ను చూసింది | **71** |
| **33.** లేత భయం | **73** |
| **34.** ముద్దుల నిశిత | **75** |
| **35.** ఒకరి ప్రాణం!? | **77** |
| **36.** బూట్లు | **79** |
| **37.** దున్నపోతు | **81** |
| **38.** వర్షం | **83** |
| **39.** దిగులు | **85** |
| **40.** గొప్పలు | **87** |
| **41.** సిగరెట్ | **89** |
| **42.** చదువు చదవాలి | **91** |

43. ఫిష్ ఫ్రై 93
44. కోతి చేష్టలు 95
45. వెధవ గోల 97
46. పి.సి.నారయ్యా 99
47. కొత్త లాగు 103
48. వాళ్ల అమ్మ 105
49. రథం పోకడ 107
50. మాటలు 109
51. ఆమె భయం 111
52. ఇంటి నంబర్ 113
53. చిన్న తమ్ముడు 115
54. కపటం లేదు 117
55. చిన్నారి శైలూ 119
56. స్కూలు 125
57. ముద్దులయ్య 127
58. ఏడుపు 129
59. వేడి 131
60. వడ్రంగి హుస్సేన్ 133
61. స్నేహం 137
62. సలీం 138
63. తన ఇష్టం 141
64. నచ్చిన పని 143
65. హాలిడే 145

66. బాధ 147
67. పుస్తకాల బ్యాగ్ 149
68. అదీ ఆటే 151
69. బెస్ట్ ఫ్రెండ్ 153
70. ఉగ్గుపాలతో 155
71. అతిగా వెళితే 157
72. నాల్గు మెతుకులు 161
73. మొదటి రోజు 163
74. ఆనందస్వామి 165
75. చెవి కమ్మ 167
76. రైలు బొమ్మ 169
77. ఓహో బలం 171
78. కొత్త స్కూలు 173
79. ఆశ 177
80. పెద్దవాడు 179
81. విజయం 181
82. సంటోని ఏడుపు 183
83. పాత కత 185
84. ఇదో యుక్తి 187
85. ఎవరీయన? 188
86. ప్రశ్నల పాప 189





# లేట్ కమర్

ఐదో తరగతి చదువుతున్న జయను క్లాసుకు రానీయకుండా బయటే నిలబెట్టింది టీచర్. ఒక రోజు తిట్టింది. ఒక రోజు కొట్టింది. మరొకనాడు బెంచీ మీద నిల్చోబెట్టింది. ఐనా జయ స్కూలుకి పావుగంట, అరగంట ఆలస్యమే. పెద్దవాళ్లను తీసుకురమ్మంది. వాళ్లు రాలేదు. ఇక లాభం లేదని పది రోజుల తర్వాత హెడ్‌మాస్టర్‌కి చెప్పింది. హెడ్‌మాస్టర్ గారు జయను తన ఆఫీసు గదిలోకి పిలుచుకున్నారు. బెదిరించారు. "స్కూల్ మానేస్తావా? టైమ్‌కి వస్తావా?" అని అడిగాడు.

జయ ఏడుస్తోంది. "ఏదో బలమైన కారణం ఉండాలి" అనుకొని హెడ్‌మాస్టర్ గారు బుజ్జగింపుగా "నేను నాన్నలాంటి వాణ్ణి కదూ! నిజం చెప్పు ఎందుకు లేటుగా వస్తున్నావు?" అన్నారు.

"దూరం నడిచిరావాలి సార్"

"కొంచెం తొందరగా బయలుదేరు. ఐనా నీవు అసలు విషయం ఏదో దాస్తున్నావు. ఇప్పుడు కాకున్నా రేపు చెప్పు వెళ్లు".

జయ వెనక్కి తిరిగి రెండు అడుగులేసి, వెళ్లిపోబోతూ మళ్లీ వచ్చింది..."సార్"

"చెప్పు"

"నేను ఉదయమే రెండు ఇళ్లలో పాచి పని చేసి వస్తాను సార్. చేయకుంటే ఇల్లు గడవదు".





# అమ్మమ్మ మాట

**అ**మ్మమ్మకు చెయ్యి లాగుతోంది. ఉదయం నుండి పనిచేసి, బట్టలు ఉతికి చెయ్యి గుంజుతోంది, లాగుతోంది. ముందే నరాల బలహీనత, పైగా కీళ్ల నొప్పులాయె. సింధు స్కూలు నుండి వచ్చేవరకే మంచం మీద మేను వాల్చింది అమ్మమ్మ. నాలుగేండ్ల సింధు కాళ్లతో తొక్కితేనే గాని ఆమె చెయ్యి నరాలు వదులుగావు. ఆ మాత్రం బరువు పడితేనే కొంచెం తేలికగా ఉంటుంది. బాధ తగ్గుతుందనుకొని "సింధూ కాస్త నా చెయ్యి తొక్కవే" అంది.

సింధూర అమ్మమ్మ దిక్కు కోపంగా చూసి "ఊరికె మాటిమాటికి పనులు చెయ్యొద్దని నీకు ఎన్నిసార్లు చెప్పాలి? ఇప్పుడు నీ చెయ్యి నొస్తుంది చూడు. సరే తొక్కుతాను, మరి నాకేమిస్తావ్?" అన్నది.

"నిన్ను సినిమాకి తీసికెళతా!" అమ్మమ్మ
"ఏ సినిమాకి?"
"నువ్వు నాకు నచ్చావ్' సినిమాకి?"
"దానికి టిక్కెట్లు దొరక్కపోతే?"
"నువ్వా - నేనా' వెళదాం"

"ఐతే సరే! అట్లా ఒప్పుకోమరి" అంటూ సింధు మంచం మీదకు ఎక్కి అమ్మమ్మ చేతులు రెండూ తొక్కింది. బాధ తగ్గింది. కానీ అమ్మమ్మ సింధును సినిమాకి తీసుకెళ్లలేదు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Uggupalu**

* * *